క్లుప్తంగా

తిరుమలనాథస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో తిరుమలనాథస్వామి

పెద్దారవీడు: మండల పరిధిలోని చట్లమిట్ల పంచాయతీ రాజంపల్లి సమీపంలో వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత గొడ్రాలికొండ తిరుమల నాథ స్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భవానీప్రసాద్ స్వామి, అమ్మవార్లకు అర్చనలు, అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించిన అనంతరం పట్టు వస్త్రాలు, అభరణాలు, పూలమాలతో అలంకరించారు. అమ్మవారి ఎదుట శ్రీచక్రం దగ్గర దంపతులు కుంకుమార్చన పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే జైలుకే

మార్కాపురం టౌన్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని టూటౌన్ ఎస్సై డాక్టర్ సీహెచ్ రాజమోహన్ రావు హెచ్చరించారు. శనివారం ఉదయం పట్టణ శివార్లలో పలువురు బహిరంగంగా మద్యం తాగుతుండగా వారిని అదుపులోనికి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. బహిరంగంగా మద్యం తాగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దని, రోడ్డుపై వెళ్లేవారిని ఇబ్బందిపెట్టినా కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

నేడు శ్రీరాముడి శోభాయాత్ర

గిద్దలూరు రూరల్: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని పాతబద్వేల్ రోడ్డులో గల సీతారామస్వామి ఆలయం వద్ద నుంచి ఆదివారం ఉదయం 7.30 గంటలకు శ్రీరామ శోభాయాత్ర బైక్ పై నిర్వహిస్తారని గిద్దలూరు నియోజకవర్గం దేవాలయాల కమిటీ అధ్యక్షుడు చేరెడ్డి యర్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వహిందూ పరిషత్, దేవాలయాల కమిటీల ఆధ్వర్యంలో శ్రీరాముడి శోభాయాత్ర కొనసాగుతుందని కావున ప్రతి హిందువు యాత్రలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఘనంగా చెన్నకేశవుని శాంతి కల్యాణం

మార్కాపురం టౌన్: పట్టణంలోని శ్రీదేవీ భూదేవీ సమేత లక్ష్మీ చెన్నకేశవస్వామికి శాంతి కల్యాణం శనివారం అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణం తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. కంభం రోడ్డులోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారికి ఆలయ అర్చకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నకేశవ స్వామివారి, వెంకటేశ్వరస్వామి మూల విరాట్‌లకు అభిషేకాలు, తోమాల సేవ చేశారు. భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించి విష్ణుసహస్ర నామ పారాయణం చేశారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పన్ను చెల్లించి రాయితీ పొందండి

గిద్దలూరు రూరల్: ఈ నెల 30వ తేదిలోపు నగర పంచాయతీలోని ఇంటి పన్ను, ఖాళీస్థలాల పన్ను ఇతర ఆస్తిపన్నులను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని స్థానిక నగర పంచాయతీ కమిషనర్ ఐ.శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున నగర పంచాయతీలోని ఆస్తి పన్ను చెల్లింపు దారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సకాలంలో పన్నులను చెల్లించి నగర పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

ఆదర్శనీయుడు జగ్జీవన్‌రామ్



వై.పాలెం: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



దర్శి: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

పుల్లలచెరువు:

భారతజాతి గర్వించదగిన వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ యువతకు ఆదర్శ ప్రాయుడని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత బస్‌స్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌ఐ సంపత్‌కుమార్ మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్..అని, ఎంపీగా, కేంద్రమంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవల చిరస్మరణీయమన్నారు. సర్పంచ్ ఓబులేసు, మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, నాయకులు పి.ప్రసాద్, వీరారెడ్డి, లక్ష్మానాయక్, గురువయ్య, ఖాసిం, మల్లికార్జునరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గాలిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు. యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ముందుగా సాగాలన్నారు. వైస్ ఎంపీపీ దర్శనం, నాయకులు నాగయ్య, చాట్ల గంగయ్య, మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

యర్రగొండపాలెం: ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, ఉప ప్రధాని డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం త్రిపురాంతకం సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమలలు వేశారు. అయా కార్యక్రమాల్లో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు చేదూరి విజయభాస్కర్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిసెట్టి శ్రీనివాసులు, దోగిపర్తి సంతోష్‌కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, వైస్ ఎంపీపీ ఎం.ఆదిశేషు, వివిధ విభాగాల నాయకులు ఎం.బాలగురవయ్య, సయ్యద్ జబీవుల్లా, సింగా ప్రసాద్, రోషిరెడ్డి, ఎన్.వెంకటరెడ్డి, ఆర్.అరుణాబాయి, హరినాయక్, వై.వెంకటేశ్వరరెడ్డి, కె.సత్యనారాయణరెడ్డి, ఎం.కరీముల్లాబేగ్, కార్నటి వెంకటేశ్వరరెడ్డి, షేక్ ఫజూల్ పాల్గొన్నారు.

పెద్దారవీడు: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మండలంలోని దేవరాజుగట్టు సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి ఎంపీడీఓ జాన్‌సుందరం పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని పోరాట యోధుడన్నారు. సంఘసంస్కర్త, భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు కొనియాడారు. గొబ్బూరు పంచాయతీ కార్యదర్శి టీవీ సుధాకరరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూర్పు వీరాయపాలెం దళితవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జి.అను, ఎం.అశోక్ ఆర్థిక సహకారంతో జగ్జీవన్‌రామ్ జయంతి జరిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ 1971లో ఇండోపాక్ యుద్ధంలో బాబూ జగ్జీవన్‌రామ్ భారత రక్షణ మంత్రిగా కీలకపాత్ర పోషించారని కొనియాడారు. వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు కొల్లా ఉదయ భాస్కర్, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, నాయకులు సుబ్బారెడ్డి, మజ్నువలి, చెరుకూరి జగన్, శ్రీనివాసరావు, పి.కోటేశ్వరరావు, నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షుడు ఎన్. జాన్, ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు జి.యోగేశ్వరరావు, నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు, డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కె.గోవింద ప్రసాద్, దళిత ఉద్యమకారులు ఆర్.మోషే, స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు కె.జోసఫ్, పాఠశాల పూర్వ విద్యార్థిని అలేఖ్య, బహుజన ఉద్యోగ నాయకులు ఐ.వెంకటేశ్వర్లు, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కురిచేడు: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీటీసీ కార్యాలయం ఆవరణలో కోలా సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మర్చిపోలేమని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో జోసఫ్ మాట్లాడుతూ రాజకీయంగా భారత దేశంలో దళిత వర్గంలో ఉన్నత పదవులు చేసిన గొప్పవ్యక్తి డాక్టర్ జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, పార్టీ కన్వీనర్ వైవీ సుబ్బయ్య, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు పి.సాంబశివరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు పోతిరెడ్డి నాగిరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, ఎన్వీ నాగిరెడ్డి, గుంటక నాసరరెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, బుజ్జి, కె.బుల్లయ్య, కె.జైపాల్, బి.వెంకటయ్య, కె.అనిల్, కె.సాయన్న, బి.విజయబాబు, కె.దానియేలు, విద్యాసాగర్, నందిగం శ్రీనివాస్, కె.నాగార్జున, కె.అభిషేక్, బి.మరియదాసు, ఎం. బాబు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల్లో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఉప ప్రధాని పదవి చేపట్టారన్నారు. నాయకులు నాగరాజు, నర్నేపాటి అబ్రహం, దానియేలు, పల్లె విలియంబాబు, బోయిలపల్లి దాసు, తిరుపాలు, జాన్, దారివేముల ఎజ్రాశాస్త్రీ, పల్లె విల్సన్, సుధాకర్, కోట ప్రసాద్, బాబుమాదిగ, సుబ్బు, కిరణ్, మణి, ఎలీషా, చందు, మహేష్ పాల్గొన్నారు.



కురిచేడు: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



పుల్లలచెరువు: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నేతలు



పెద్దారవీడు: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ జాన్‌సుందరం



పెద్దదోర్నాల: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



త్రిపురాంతకం: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మల్లవరంలో తాగునీటి కష్టాలు



మల్లవరంలో కాలిపోయిన సింగిల్ ఫేస్ మోటార్

పెద్దారవీడు: మండలంలోని కంభంపాడు పంచాయతీ మల్లవరంలో సింగి ఫేసు మోటారు మరమ్మతులకు గురై ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. గ్రామంలో త్రీ ఫేసు మోటార్ల బోర్లు 2, సింగిల్ ఫేసు మోటారు బోరు-1 చొప్పున ఉన్నాయి. అదులో త్రీ ఫేసు బోరు నుంచి అరకొర నీరు వస్తున్నాయి. సింగిల్ ఫేసు మోటారు కాలిపోయి దాదాపు ఏడాది అవుతుందని గ్రామస్తులు తెలిపారు. కాలిపోయిన మోటార్‌కు మరమ్మతులు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నా సరిపోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోటారు మరమ్మతులు చేయిస్తే బోరు నుంచి నీటిని ఎప్పుడు అవసరం అనుకుంటే అప్పుడు వినియోగించుకోవచ్చని మహిళలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలిపోయిన మోటారుకు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

మోటార్‌కు మరమ్మతులు చేయండి:



గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సింగిల్ ఫేసు మోటారు కాలిపోయి దాదాపు ఏడాది అవుతోంది. మోటారుకు మరమ్మతులు చేయాలని అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలిపోయిన సింగిల్ ఫేసు మోటారుకు మరమ్మతులు చేయించి దాహార్తి తీర్చాలి.

దుగ్గెంపుడి శ్రీనివాసరెడ్డి, మల్లవరం

రేపటి నుంచి ఎస్‌ఏ-2 పరీక్షలు

పుల్లలచెరువు: ఎస్‌ఏ-2 పరీక్షలు ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఎంఈవో ఇందిర తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షలు 17వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు, 9వ తరగతి విద్యార్థులకు 9 నుంచి 12.15 గంటల వరకు నిర్వహిస్తారని పేర్కొన్నారు. పరీక్షలు ముగిసిన వెంటనే ప్రశ్నపత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేయాలని సూచించారు.

రోడ్లపైనే పంట నూర్పిడులు



నూర్పిడి కోసం రోడ్డుపై వేసిన కంది కట్టె

మార్కాపురం: పశ్చిమ ప్రకాశంలోని వివిధ గ్రామాల్లో కంది, ఆముదం, సజ్జ, జొన్న తదితర పంటల నూర్పిళ్లు చేస్తున్నారు. సజ్జ, కంది, వరిగె, కొర్రలను సాగు చేసిన రైతులు పంట నూర్పిడిలను రహదారులపై చేస్తున్నారు. దీంతో వాహనాల డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు. పశ్చిమ సాధారణంగా ఈ కోతలను పంట నూర్పిడి యంత్రాల ద్వారా తమ పొలాల్లో రైతులు చేపట్టాలి. ఈ విధానానికి ఖర్చు ఎక్కువగా ఉంటుండటంతో రైతులు తారు రోడ్లను పంట నూర్పిడిలకు ఉపయోగించుకుంటున్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసిన పంటలు కోతలకు వచ్చాయి. పంటల నూర్పిడిలను రైతులు చేస్తున్నారు. మార్కాపురం నుంచి కంభం, బేస్తవారిపేట నుంచి గిద్దలూరు, మార్కాపురం నుంచి దోర్నాల, త్రిపురాంతకం రాష్ట్ర, జాతీయ రహదారులపై రైతులు తాము పండించిన ఉత్పత్తులను రోడ్లపై పోసి నూర్పిడి చేస్తున్నారు. దీని వలన ద్విచక్ర వాహనదారులు కింద పడటం, బండి పంక్చర్లు అవుతున్నాయి. ఫిబ్రవరి నుంచి మార్చి నెలాఖరు వరకు రోడ్లపై పంట నూర్పిడిలను చేస్తుంటారు. వాహనాల టైర్ల క్రింద కంది, వరి పంటలు నూర్పిడి జరిగి సాయంత్రం గింజలు వస్తున్నాయి. ఈ విధానం వలన రైతులు ఎక్కువగా నష్టపోతున్న పట్టించుకోవటం లేదు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో వరి, జొన్న, రాగి గింజలు నలిగి పోతున్నాయి. వీటిని కొనుగోలు చేయాలంటే వినియోగదారులు, వ్యాపారులు ఇష్టపడటం లేదు. ఇప్పటికైనా రైతులు పంట నూర్పిడిలను ఆధునిక యంత్రాలతో తమ పొలంలో చేసుకోవాలని వ్యవసాయాధికారులు, వాహనదారులు కోరుతున్నారు. రోడ్డు పైన పంట నూర్పిడులు చేయడం వలన ద్విచక్ర వాహనాల టైర్లు జారి వాహనదారులు కింద పడుతున్నారు. నూర్పిడుల సమయంలో దుమ్ము, ధూళి కళ్లలో పడుతూ అవస్థలు పడుతున్నారు.

నేటి నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు



అలకంరణలో సీతారాములు

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నుంచి మూడు రోజులపాటు శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కొనకనమిట్ల, గొట్లగట్టు, నాయుడుపేట, చినమనగుండం, పెదారికట్ల, చినారికట్ల, వాగుమడుగు, సలనూతల, రేగడపల్లి, వింజవర్తిపాడు, మునగపాడు గ్రామాల్లో ఇప్పటికే రాములవారి ఆలయాలను ముస్తాబు చేశారు. గొట్లగట్టు గ్రామంలో సీతారాముల వారి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శ్రీరామనవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఆదివారం ఉదయం 10 గంటలకు సీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం పానకపు బండ్లు, రాత్రికి గరుడోత్సవం రాములోరి ఊరేగింపు, రాత్రికి చెంచులక్ష్మి పౌరాణిక నాటకం, సోమవారం 12 గంటలకు అన్న సంతర్పన కార్యక్రమం, రాత్రికి హనుమంతోత్సవ కార్యక్రమం, మంగళవారం సాయంత్రం రథోత్సవం, వసంతోత్సవం, మహిళల కోలాటం ఉంటుంది. రాత్రికి అద్దంకి వారిచే భక్త చింతామణి పౌరాణిక నాటకం ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ



సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాసంఘాలు

కంభం: స్థానిక కందులాపురం కూడలిలోని అనంతపురం-అమరావతి జాతీయ రహదారి పక్కన ఖాళీ స్థలంలో ఉన్న వైఎస్సార్ సీపీ జెండాతో పాటు, పలు ప్రజాసంఘాల జెండాలను గతనెల 12వ తేదీన హైవే అధికారులు పోలీసుల సహకారంతో తొలగించిన విషయం విధితమే. ఈనేపథ్యంలో శనివారం సీఐటీయూ, కార్మిక సంఘాల నాయకులు వారికి సంబంధించిన జెండాను తొలగించిన స్థానంలోనే ఏర్పాటు చేసుకొని ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సై నరసింహారావు హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి జెండా ఆవిష్కరించుకోడానికి అనుమతులు ఇప్పించారన్నారు. అనుమతులు ఇప్పించిన ఎస్సైకి ప్రజాసంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అన్వర్, రోశయ్య, ఖాజావళి, కొత్తూరు, జెర్మియా, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు సిద్దారెడ్డి, హుస్సేన్, నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా శిఖర కలశ ప్రతిష్ఠ

కొనకనమిట్ల: జై శ్రీరామ్ అంటూ మండలంలోని గొట్లగట్టు గ్రామంలో పట్టాభిరామస్వామి ఆలయంపైన కలశ శిఖరాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. గతంలో ఉన్న కలశ శిఖరం పాడవటంతో గ్రామ పెద్దల పర్యవేక్షణలో దాతల సహకారంతో నూతన కలశ శిఖరాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ప్రతిష్ఠించారు. అలాగే పట్టాభిరామస్వామి ఆలయంలోని శ్రీరాముల వారి మూల విరాట్‌కు సంబంధించిన మకర తోరణాన్ని పేర్ల వెంకటసుబ్బయ్య కుమారులు సుమారు రూ.70 వేలతో తయారు చేయించారు.



కలశాన్ని ప్రతిష్ఠిస్తున్న వేదపండితులు